ధాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోవద్దు

● ఎంపీడీఓ జయరాం

బచ్చనగూడెంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీడీఓ జయరాం

నల్లగొండ సిటీ, మార్చి 31 : ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని రైతులు దళారులకు విక్రయించి మోసపోవద్దని కనగల్ ఎంపీడీఓ జయరాయం అన్నారు. ఆదివారం మండలంలోని ఎం.గౌరారం, కనగల్, బచ్చన్నగూడెం, పగిడిమర్రి, ఏమిరెడ్డిగూడెంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు తేమశాతం 17లోపు ఉండేలా చేసుకొని ధాన్యం తీసుకొచ్చి మద్దతు ధర పొందాలన్నారు. రైతులు తమ పట్టాదారు పాస్‌పుస్తకం, ఆధార్‌కార్డు, బ్యాంకు అకౌంట్ జిరాక్స్ ప్రతులతోపాటు ఫోన్ నంబర్ ఇచ్చిన తర్వాతనే తూకం వేసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో ఏపీఎం సంకు హరి, మండల సమాఖ్య ప్రతినిధులు ధన లక్ష్మి, స్వాతి, సీసీలు వసంత, ప్రభాకర్, విజయకుమారి, మార్కెటింగ్ సీఆర్‌పీ జానకి, కొనుగోలు కమిటీ ప్రతినిధులు మాధవి, సునీత, రేణుక, పద్మ, రేణుక, వీఓఏలు పాల్గొన్నారు.

నేడు కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

కట్టంగూర్, మార్చి 31 : మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నట్లు ఏపీఎం సైదులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అయిటిపాముల, చెర్వుఅన్నారం, కురుమర్తి, ముత్యాలమ్మగూడెం, మునుకుంట్ల, ఈదులూరు, పరడ, నారెగూడెంలో కొనుగోలు కేంద్రాలను ఎంపీడీఓ, తాసీల్దార్ ప్రారంభించనున్నట్లు తెలిపారు.

కొనసాగుతున్న నాటిక పోటీలు

మహావీర బభ్రువాహన పద్య నాటిక ప్రదర్శన

మిర్యాలగూడ, మార్చి 31 : మిర్యాలగూడ పట్టణంలో జాతీయ నాటిక పోటీలు ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. పట్టణంలోని కేసీఆర్ కళాభారతిలో తెలంగాణ సాంస్కృతిక శాఖ, మిర్యాలగూడ సాంస్కృతిక కళాకేంద్రం సంయుక్తంగా నిర్వహిస్తున్న నాటిక పోటీలు రెండోరోజు ఆదివారం కొనసాగాయి. మయూరీ ఆర్ట్స్ వరంగల్ కళాకారులు ఉన్నది ఒక్కటే జీవితం, హైదరాబాద్ కళాకారులు నడత, యంగ్‌మెన్స్ హ్యాపీ క్లబ్ కాకినాడ మహావీర బభ్రువాహన, తెలంగాణ డ్రిమెటిక్ అసోసియేషన్ వరంగల్ మహారాణి రుద్రమదేవి నాటకాలను అద్భుతంగా ప్రదర్శించారు. కార్యక్రమంలో మిర్యాలగూడ సాంస్కృతిక కళాకేంద్రం అధ్యక్షుడు బోయినపల్లి భుజంగరావు, ప్రధాన కార్యదర్శి పులి కృష్ణమూర్తి, కోశాధికారి పుల్లాబట్ల లక్ష్మీనారాయణశర్మ, పరిమి రామావతారం, మామిడాల ఉపేందర్, వెంకట్, శ్రీనివాస్ రావు, బాబురావు పాల్గొన్నారు.

కనగల్‌లో పోలీసుల కవాతు

కనగల్ మండల కేంద్రంలో కవాతు నిర్వహిస్తున్న కేంద్ర బలగాలు

నల్లగొండ సిటీ, మార్చి 31: లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో కనగల్ మండల కేంద్రానికి వచ్చిన కేంద్ర బలగాతోపాటు స్థానిక పోలీసులు మండలంలోని పలు సమస్మాత్మక ప్రాంతాల్లో ఆదివారం కవాతు నిర్వహించారు. పోలీస్‌స్టేషన్ నుంచి ప్రారంభమైన కవాతు పలు వీధుల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ వెంకటయ్య మాట్లాడుతూ.. ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఉండేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఐ రామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

కేజ్రీవాల్ అక్రమ అరెస్ట్‌పై ఖండన

నకిరేకల్, మార్చి 31 : ఢిల్లీ సీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ అక్రమ అరెస్ట్‌ను ఖండిస్తూ ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో ఇండియా కూటమి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన భారీ నిరసన సభలో జిల్లా ప్రధాన కార్యదర్శి యార శ్రీను పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్షలు దోచుకున్న దోపిడీ దొంగలను గాలికి వదిలి లిక్కర్ స్కామ్‌ను అంటగట్టి కేజ్రీవాల్‌ను అరెస్టు చేయడం దారుణమన్నారు. వచ్చే లోక్ సభ ఎన్నికల్లో గెలువలేకనే కేజ్రీవాల్‌ను అరెస్టు చేశారని ఆరోపించారు. కేజ్రీవాల్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆయనతోపాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

FLAT FOR SALE
★Ready to Move: Hayathnagar Near Vijayawada Highway Beside Bus Stop Sup. Luxurious 3BHK Flats, 2 Side 30' Rd. Ph: 9247326642 / 9849801477.
NT-327957

PLOT FOR SALE
★7th ఏప్రిల్ న్యూ వెంచర్ లాంచింగ్ విజయవాడ హైవే, నార్కెట్‌పల్లి దగ్గర 4 లైన్ల రోడ్ ప్రక్కన ఆహ్లాదకరమైన వాతావరణం నందు కాంపౌండ్ వాల్, స్విమ్మింగ్ పూల్, క్లబ్‌హౌస్ సౌకర్యంతోపాటు ఎర్రచందనం & 40 రకాల పండ్లమొక్కలతో 10 గుంటల ప్లాట్లు కలవు. గజం: 2,199/- మాత్రమే. సంప్ర: 9346363436.
NT-327974

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

CHANGE OF NAME
★I, Mohammad Yakub (Old Name) R/o. 4-30/7, P H C B/s. Turkapalli Village, Yadadri Bhongir Dist, Ts. Changed my name as Mohammad Yaqub S/o. Mohammad Moulana
NT-328956
★I, Mustafa Shareef Amer (Old Name) R/o. 3-5-52, Moosa Street, Nr masjid e hussaini, Nalgonda Town Dist, TS Changed my name as Mohammed Amer Shareef S/o. Mohammed Shareefuddin
NT-328956
★I, Abdul mannan Shaik (Old Name) R/o. 5-8-407, Shams Nagar, Rd No-08, Beside I t I, Miryalguda Road, Nalgonda Town Dist, TS. Changed my name as Shaik Abdul mannan S/o. Shaik Abdul Majeed
NT-328956
★I, Sumayya Afreen R/o.5-9-153, Manyamchalka, Nalgonda Town Dist, Ts. Changed my minor Daughter name From Sanowber To Sanowber Fatima D/o. Mohammed Iliyas Ali
NT-328956

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ: 9182777626 | నల్లగొండ: 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | సూర్యాపేట: 9182777630 | భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777196 | తొలుపునూరి: 9182777638

రైతు బాంధవుడి కోసం...

● బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ రాక కోసం ఎదురుచూసిన సాగర్ రైతాంగం

● చివరి నిమిషంలో వేంపాడు పర్యటన రద్దుతో నిరాశ చెందిన రైతులు, బీఆర్ఎస్ శ్రేణులు

త్రిపురారంలో కేసీఆర్ రాకకోసం ఎదురుచూస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

హాలియా, మార్చి 31 : జనగాం, సూర్యాపేట, నల్లగొండ జిల్లాల్లో ఎండిన పంటలను పరిశీలించేందుకు బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఆదివారం బస్సు యాత్ర చేపట్టారు. యాత్రలో భాగంగా నిడమనూరు మండలం వేంపాడుకు వస్తున్నారని సమాచార ప్రసార మాధ్యమాలు, సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్న నాగార్జునసాగర్ నియోజకవర్గ రైతులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సంతోషపడ్డారు. తమ అభిమాన నాయకుడు, రైతు బాంధవుడిని చూసేందుకు, ఆయనను కలిసి తమ గోడును చెప్పుకునేందుకు వేంపాడు గ్రామానికి రైతులు స్వచ్ఛందంగా, తండోపతండాలుగా తరలివచ్చారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు రైతులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఎండను సైతం లెక్కచేయకుండా రోడ్డు పైన, చెట్ల నీడలో నిలబడ్డారు. తుంగపహాడ్, త్రిపురారం, ముకుందాపురం, బొక్కమంతులపహాడ్‌లో కేసీఆర్‌కు ఘన స్వాగతం పలికేందుకు గ్రామస్తులు, రైతులు ఏర్పాట్లు చేసుకున్నారు. ముందుగా జనగాం, సూర్యాపేట జిల్లాల్లో చేపట్టిన కేసీఆర్ పర్యటనకు రైతుల నుంచి అనూహ్య స్పందన వచ్చింది. రైతులు కేసీఆర్‌ను కలిసి తమ ఇబ్బందులను చెప్పుకునే క్రమంలో సమయమంతా అక్కడే సరిపోయింది. సూర్యాపేట ప్రెస్‌మీట్ అనంతరం వేంపాడుకు రావాల్సి ఉంది.

కానీ, అక్కడే ఆలస్యం కావడం, ఇక్కడికి వచ్చే సరికి చీకటిపడుతుండటం, మళ్లీ బస్సులో కేసీఆర్ 150 కిలోమీటర్లు హైదరాబాద్‌కు వెళ్లాల్సి ఉండటంతో చివరి నిమిషంలో నాగార్జునసాగర్ నియోజకవర్గ పర్యటనను రద్దు చేసుకోవాల్సి వచ్చింది. దాంతో రైతులు నిరాశ చెందారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ.. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకుల మాయమాటలు నమ్మి ఆ పార్టీకి ఓటేసి గెలిపిస్తే అధికారంలోకి వచ్చాక తమను నిండా ముంచారని పేర్కొన్నారు. యాసంగిలో పంట చేతికి వస్తున్నా నేటికీ రైతుబంధు పూర్తిగా ఇవ్వలేదని, 2 లక్షల రుణమాఫీ చేయలేదని వాపోయారు.

నాగార్జునసాగర్ డ్యామ్‌లో 520 అడుగుల మేర నీళ్లు ఉన్నప్పటికీ పంటలను కాపాడేందుకు ఒక్క తడి నీళ్లు ఇవ్వమన్నా ప్రభుత్వం ఇవ్వలేదని, ప్రభుత్వ వైఫల్యం వల్లే నేడు నాగార్జునసాగర్ ఎడమ కాల్వ కింద పంటలు ఎండిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ప్రకృతి తెచ్చిన కరువు కాదని, ఓటేసి గెలిపించిన పాపానికి కాంగ్రెస్ పార్టీ తెచ్చిన కరువు అని ఈ సందర్భంగా రైతులు వాపోయారు.

ఒక్కతడి నీరిస్తే పంట ఎండేది కాదు

నేను తొమ్మిది ఎకరాల్లో వరి సాగు చేశాను. పొట్ట దశకు వచ్చాక పొలం పూర్తిగా ఎండిపోయింది. ప్రభుత్వం ఒక్క తడి నీళ్లు ఇచ్చినా పొలం ఎండేది కాదు. గత పదేండ్లలో ఇలాంటి పరిస్థితి ఎప్పుడూ రాలేదు. ఇప్పుడు రైతులకు ఆధారం లేకుండా పోయింది. యాసంగి పంట ఎండిపోవడానికి ప్రభుత్వమే కారణం. ప్రభుత్వమే నష్టపరిహారం చెల్లించాలి.

–చిమట శ్రీను, రైతు, నిడమనూరు మండలం

ఎమ్మెల్యే ఈ దిక్కే రాలేదు

నీళ్లు లేక పంటలు ఎండిపోతున్నా మా ఎమ్మెల్యే ఈ దిక్కే రాలేదు. మా సాధక బాధలు పట్టించుకున్న పాపాన పోలేదు. గతంలో కాల్వ తెగిపోయినప్పుడు కేసీఆర్ వారం, పది రోజుల్లో కాల్వ గండి పూడ్పించి నీళ్లు ఇచ్చి పంటలను కాపాడింద్రు. ఇప్పుడు ఉన్న ప్రభుత్వం ఒక్కతడి నీళ్లు ఇస్తే పొలం పారేది. పంట పండేది. ఒక్కతడి నీళ్లు ఇవ్వమని కోరినప్పటికీ ప్రభుత్వం నీళ్లు ఇవ్వలేదు. కరెంట్ సక్రమంగా రావడం లేదు. బత్తాయి తోటలు కూడా ఎండిపోతున్నాయి.

–బండారు అంజయ్య, రైతు, నిడమనూరు మండలం

చిట్యాలలో కేసీఆర్‌కు ఘన స్వాగతం..

చిట్యాల : బీఆర్ఎస్ శ్రేణులకు అభివాదం చేస్తున్న పార్టీ అధినేత కేసీఆర్

చిట్యాల : బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జిల్లా పర్యటన ముగించుకొని తిరిగి చిట్యాల మీదుగా ఎర్రవెల్లికి వెళ్లే సమయంలో ఆ పార్టీ శ్రేణులు చిట్యాలలోని కనకదుర్గ దేవాలయం సెంటర్‌లో ఘనస్వాగతం పలికారు. దాదాపు 2 గంటల ముందు నుంచే పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు కేసీఆర్ రాక కోసం సెంటర్‌లో ఎదురుచూశారు. చిట్యాలకు చేరుకోగానే తన వాహనాన్ని స్లో చేసి వాహనం నుంచే కేసీఆర్ పార్టీ శ్రేణులకు అభివాదం చేశారు. స్వాగతం పలికిన వారిలో చిట్యాల మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కల్లూరి మల్లారెడ్డి, ఎంపీటీసీలు దేవరపల్లి సత్తిరెడ్డి, దశరథ, మాజీ సర్పంచులు ఈసం బాబు, మర్రి జలంధర్‌రెడ్డి, నాయకులు కర్నాటి వెంకట్‌రెడ్డి, మర్ల రాంరెడ్డి, తుమ్మల నాగరాజురెడ్డి, మేడి ఉపేందర్, సన్యాసిరావు, రమేశ్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో ఈస్టర్

రామగిరి : తెలుగు బాప్టిస్ట్ చర్చిలో కేక్ కట్‌చేస్తున్న పాస్టర్లు

రామగిరి, మార్చి 31 : ఏసుక్రీస్తు శిలువపై మరణించి తిరిగి లేచిన పునరుద్ధాన రోజును పురస్కరించుకుని ఆదివారం పలు చర్చిల్లో ఈస్టర్ వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. ఈ సందర్భంగా కేక్‌లు కట్ చేసి ప్రార్థనలు చేశారు. నల్లగొండలోని గడియారం సెంటర్‌లో గల చర్చిలతోపాటు పట్టణంలోని పలు చర్చిల్లో జరిగిన వేడుకల్లో క్రైస్తవులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆదివారం కావడంతో చర్చిలు ఏసుక్రీస్తు నామస్మరణతో మారుమోగాయి.

కట్టంగూర్ : మండలంలోని పలు చర్చిల్లో ఆదివారం క్రైస్తవులు ఈస్టర్ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. కట్టంగూర్, చిన్నపురి, అయిటిపాముల, కురుమర్తి, బొల్లేపల్లి, ఈదులూరులో ప్రత్యేక ప్రార్థనలు, ఆరాధనలు నిర్వహించారు. క్రీస్తు సందేశాన్ని భక్తులకు వివరించారు. కార్యక్రమంలో నగిరె భిక్షంరాజు, సైదులు, భాస్కర్, మల్లయ్య, యాదయ్య, సురేశ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

రైతు సంఘం రాష్ట్ర మహిళా కన్వీనర్‌గా ప్రమీల

కందాల ప్రమీల

నకిరేకల్, మార్చి 31 : రైతు సంఘం రాష్ట్ర మహిళా కన్వీనర్‌గా కందాల ప్రమీలను రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మహిళా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై, కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న రైతువ్యతిరేక విధానాలపై మహిళా రైతులను సమీకరించి రైతు ఉద్యమాలు నిర్వహిస్తామని కందాల ప్రమీల పేర్కొన్నారు. ఆమె ఎన్నికపై వీరేపల్లి వెంకటేశ్వర్లు, కంచర్ల ఊర్మిళ, గింజల లక్ష్మి, స్వరూప, రాచకొండ వెంకన్నగౌడ్ హర్షం వ్యక్తం చేశారు.

బీఆర్ఎస్ సమావేశాన్ని విజయవంతం చేయాలి

● ఆ పార్టీ మండలాధ్యక్షుడు నర్సింహారావు

నాంపల్లి, మార్చి 31 : భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ మండలాధ్యక్షుడు గుమ్మడపు నర్సింహారావు పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా నేడు భువనగిరిలో నిర్వహించే సమావేశానికి బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ముఖ్య అతిథిగా మాజీ మంత్రి హరీశ్‌రావు, ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్ హాజరుకానున్నట్లు తెలిపారు.

'పెయింటర్స్‌ను ప్రభుత్వం ఆదుకోవాలి'

మిర్యాలగూడరూరల్, మార్చి 31 : పెయింటింగ్ వేస్తూ స్వయం ఉపాధి పొందుతున్న పెయింటర్స్‌ను ప్రభుత్వం ఆదుకోవాలని పెయింటర్స్ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలో పెయింటర్స్ సంఘం సమావేశమై ఈ మేరకు తీర్మానం చేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు గాదె సైదులు మాట్లాడుతూ ఉన్నత చదువు చదివి ప్రభుత్వ ఉద్యోగాలు రాక పెయింటింగ్‌ను నమ్ముకొని జీవిస్తున్న వేలాది మంది అర్ధాకలితో జీవనం గడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం తాము చేసే పనులకు గిట్టుబాటు ధర నిర్ణయించి చెల్లించాలని, ప్రభుత్వ పెయింటింగ్ పనులు స్థానికులకు అప్పగించాలని కోరారు. కార్యక్రమంలో భిక్షమాచారి, వెంకన్న, సీతారాములు, వెంకటేశ్వర్లు, ఖలీల్, సూర్యం, రమేశ్, సంజీవ, వెంకట్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నల్లగొండ సిటీ, మార్చి 31 : విద్యుత్ లైన్ల మరమ్మతుల నిమిత్తం పట్టణంలోని పలు ప్రాంతాల్లో సోమవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగనున్నట్లు ఏడీఈ నవీద్ అహ్మద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గొల్లగూడలోని 33/11 కేవీ సబ్‌స్టేషన్ నందు మరమ్మతుల నేపథ్యంలో ఉదయం 8:30 నుంచి 11 గంటల వరకు బస్‌స్టాండ్, డాక్టర్స్ కాలనీ, గ్రీన్ ల్యాండ్ హాస్పిటల్, గొల్లగూడ, రామ్‌నగర్, బీటీఎస్, ఆర్టీసీ కాలనీ, క్రాంతి నగర్, పద్మావతికాలనీ, దారుషఫా కాలనీలో విద్యుత్ నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాల్సిందిగా కోరారు.

రవీందర్‌నాయక్ మృతికి నివాళి

మిర్యాలగూడ రూరల్, మార్చి 31: కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న మండలంలోని జంకుతండాకు చెందిన ధనావత్ రవీందర్‌నాయక్ శనివారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు ఆదివారం తండాలో రవీందర్‌నాయక్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ్యసభ్యులను పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు గడగోజు ఏడుకొండల్, మాలావత్ రవీందర్‌నాయక్, భిక్షానాయక్, శంకర్‌నాయక్, పట్టాభిరామ్, భగవాన్ పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే బీఎల్ఆర్

రంజాన్‌ను సంతోషంగా జరుపుకోవాలి

● ఎమ్మెల్యే బీఎల్ఆర్

మిర్యాలగూడ రూరల్, మార్చి 31 : ముస్లింలు రంజాన్ ఉపవాస దీక్షలను నిష్టతో పూర్తి చేసి ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలని, రంజాన్‌ను సంతోషంగా జరుపుకోవాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని ఊట్లపల్లి మసీద్ ఏ మదీనాలో రంజాన్ ఉపవాస దీక్ష సందర్భంగా ముస్లింలకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొని మాట్లాడారు.

విందులో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మేడ సురేందర్‌రెడ్డి, మన్నె మనోహర్‌రెడ్డి ముస్లింలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ సమావేశానికి భారీగా తరలిరావాలి

● ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్

రమావత్ రవీంద్రకుమార్

చందంపేట(దేవరకొండ), మార్చి 31 : జిల్లా కేంద్రంలోని లక్ష్మి గార్డెన్స్‌లో సోమవారం నిర్వహించే బీఆర్ఎస్ నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సమావేశానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి హాజరుకానున్నట్లు తెలిపారు. పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొనాల్సిందిగా కోరారు.

సమాచార హక్కు చట్టంతో జవాబుదారీతనం పెరిగింది

● రాష్ట్ర సమాచార హక్కు చట్టం మాజీ ప్రధాన కమిషనర్ వెంకటేశ్వర్లు

సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర సమాచార హక్కు చట్టం మాజీ కమిషనర్ డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు

హాలియా, మార్చి 31 : సమాచార హక్కు చట్టం అమల్లోకి వచ్చాక ప్రభుత్వ పాలనలో జవాబుదారీతనం, పారదర్శకత పెరిగిందని, ఈ చట్టంపై ప్రజలకు మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ఉమ్మడి ఏపీ సమాచార హక్కు చట్టం మాజీ ప్రధాన కమిషనర్ డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు అన్నారు. సమాచార హక్కు వికాస సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎర్రమాద కృష్ణారెడ్డి అధ్యక్షతన ఆదివారం హాలియాలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాలనలో అవినీతికి తావులేకుండా ప్రజలకు స్వచ్ఛమైన పాలన అందించేందుకు సమాచార హక్కు చట్టం ఎంతగానో దోహపడుతుందన్నారు. సమాచార హక్కు చట్టం కమిషనర్లను ప్రభుత్వం త్వరితగతిన నియమించాలని కోరారు.

లక్ష్మయ్యకు అయ్యప్ప సేవారత్న అవార్డు

శంకరాచార్య చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న వంగూరి లక్ష్మయ్య

కట్టంగూర్, మార్చి 31 : మండల కేంద్రానికి చెందిన వంగూరి లక్ష్మయ్యకు అయ్యప్ప స్వామి సేవారత్న అవార్డు అభించింది. అయ్యప్ప స్వామి ఐక్య వేదిక తొమ్మిదో వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో వేదిక మహా సంస్థాన పీఠాధిపతి జగద్గురు పుష్పగిరి శంకరాచార్య లక్ష్మయ్యకు అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మయ్య మాట్లాడుతూ 32 పర్యాయాలు శబరి యాత్రతోపాటు అయ్యప్ప సేవా సంఘం ఉపాధ్యక్షుడిగా, అఖిల భారత అయ్యప్ప ప్రచార సేవా సమితి సలహాదారుడిగా పని చేస్తున్నట్లు తెలిపారు. లక్ష్మయ్యకు అవార్డు రావడంపై అయ్యప్ప సేవా సమితి సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

దేవరకొండ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఆంజనేయులు

ఆంజనేయులు

చందంపేట(దేవరకొండ), మార్చి 31 : దేవరకొండ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సీనియర్ న్యాయవాది గాజుల ఆంజనేయులు ఎన్నికయ్యారు. అలాగే ప్రధాన కార్యదర్శిగా ఎండీ షౌకత్‌అలీ, ఉపాధ్యక్షుడిగా కర్నాటి సురేశ్, సహాయ కార్యదర్శిగా వనం పుష్పలత, కోశాధికారిగా ఇడెం రవికుమార్, స్పోర్ట్స్ సెక్రటరీగా కోరె శ్రీనివాస్‌తోపాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

కుమ్మరి సంఘం కార్యవర్గం

చిట్యాల, మార్చి 31 : వెల్మినేడు శాలివాహన కుమ్మరి సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం జరిగిన సంఘం సమావేశంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అరూరి జానయ్య, ఉపాధ్యక్షుడిగా అరూరి నర్సింహ, ప్రధాన కార్యదర్శిగా అరూరి జంగయ్య, సభ్యులుగా అరూరి రాములు, లింగస్వామి, రమేశ్, శ్రీను, శ్రీకాంత్, బసవయ్య, ధనుంజయ్య, స్వామిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అరూరి వీరయ్య, మాజీ ఎంపీటీసీ శ్రీను, శ్రీశైలం, శివ, ఎట్టయ్య పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

శాలిగౌరారం, మార్చి 31 : భర్తను కోల్పోయిన మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన ఎలిజాల భిక్షమమ్మకు ఆదివారం స్థానికులు రూ.16,500 ఆర్థిక సాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో గుండా శంకర్, గంట మహేశ్, బండారు రఘు, వెంకటేశ్, శేఖర్, లింగయ్య, ముత్తయ్య పాల్గొన్నారు.